మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 101 | 07 శనివారం ,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

- మీ అందరి మద్దతుతనే గెలిచాం
- మాటలు, మూటలతో గెలిచి రాలేదు
- మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు
- వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా
- మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# కెసిఆర్‌ను కలిసిన బాల్క సుమన్



**హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల్లో ఎంతో ధైర్యంగా , సమర్థవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించు కున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను
# సమష్టిగా అందరం సక్సెస్ చేద్దాం

- కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం..
- ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి..
- అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధిప్రధాన లక్ష్యం..
- ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కరించుకుందాం..
- జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా జరుపుకుందాం..
- రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు..
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలి..
- కరీంనగర్ జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..



02

అసంపూర్తిగా అంబర్‌పేట

# ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి
సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,మార్చి6 ( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఎెఊ163 (గతంలో ఎెఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న కవిత దంపతులు

**నలుగేళ్ల మనోవేదనకు తెరపడిందని ఆనందం**

**తిరుమల, మార్చి6 ( మన నేషనలిస్ట్ వాయిస్ )**



నాలుగేళ్లుగా తాను పడుతున్న మనోవేదన వేంకటేశ్వరస్వామి దయతో తీరిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. తిరుమల శ్రీవారిని ఆమె దర్శించుకున్నారు. తన భర్తతో కలిసి శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. దిల్లీ మద్యం కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో శ్రీవారికి మొక్కులు చెల్లించేందుకు కాలినడకన వచ్చానన్నారు. త్వరలో తెలంగాణలో రాజకీయ పార్టీ స్థాపించనున్నట్లు వెల్లడించారు. తనకు కష్టకాలంలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వామి దయ తనపై ఉండడం వల్లనే కేసు నుంచి బయటపడ్డానని అన్నారు.

# ప్రజలను ఏమార్చే పాలన

- రెండేళ్లుగా అదే చేస్తున్నారు
- మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం
- గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు
- 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి6**

**మన నేషనలిస్ట్ వాయిస్**

గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతు న్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు.

## బేగంపేట వాతావరణ శాఖ కార్యాలనికి బాంబు బెదింపు

- తనిఖీలు చేపట్టి ఫేక్ కాల్‌గా గుర్తింపు

**హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు..

9నుంచి పార్లమెంట్

## రెండోదశ సమావేశాలు

- ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

**న్యూఢిల్లీ,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమష్టిగా అందరం సక్సెస్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి

**( మన నేషనలిస్ట్ వాయిస్ )జిల్లా ప్రతినిధి మార్చి 6**

సన్నాక సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎంపీ ,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఆయా జిల్లాల కలెక్టర్లు, సిపి ఎస్పీలు అదనపు కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికి వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు పెద్దపెల్లి ఎంపీ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు సిపి, ఎస్పీలు అడిషనల్ కలెక్టర్లు అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి కి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 99 రోజులపాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లో ప్రధాన సమస్యలన పరిష్కారం.. రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలోనే మహత్తరమైన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్ అభివృద్ధిలో నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని పేర్కొన్నారు. అత్యధికంగా పంట పండించడంలోనూ అత్యధికంగా ధాన్యాన్ని సేకరించడం లో తెలంగాణ ప్రభుత్వానికి సాటి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇరిగేషన్ తోపాటు విద్యుత్ రంగంలోనూ మంచి ఫలితాలు ప్రభుత్వం సాధిస్తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందుండి 99 రోజుల పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు ముందుండి నడిపించాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సన్నాహక సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు సమష్టిగా సఫలీకృతంగా ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా ఉంటూ 99 రోజుల ప్రణాళిక




కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నారు. తద్వారా కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన నిలుపుదామని పేర్కొన్నారు.

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలి..**

**మంత్రి పొన్నం ప్రభాకర్..**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజకీయాల కతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు యంత్రాంగం ముందుండి విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఎటువంటి గ్యాప్స్ లేకుండా ఈ ప్రణాళిక ను సమర్థవంతంగా నిర్వహించేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న టీవీలు కంప్యూటర్లు ఇతర వస్తువులను ఈ వేస్ట్ విధానం ద్వారా సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని ప్రజలందరూ పెద్ద బాధ్యతగా తీసుకొని సక్సెస్ చేయాలని పేర్కొన్నారు. ఇందులో వార్డు మెంబరు నుంచి సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. రహదారి భద్రత కింద ప్రత్యేకంగా ఇందులో భాగంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు హోంశాఖ రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణల లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రహ వీర్ పేరిట తగిన ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## సిరిసిల్ల ఒకటవ వార్డు రగుడు లో, హైమస్ లైట్లను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు అధ్యక్షులు ఎలుక తిరుపతి

**( మన నేషనలిస్ట్ వాయిస్ )జిల్లా ప్రతినిధి మార్చి 6**

నియోజక వర్గ ఇంచార్జీ కే.కే మహేందర్ రెడ్డి గారు సాంక్షన్ చేయించిన హైమస్ లైట్ల ను, రగుడు ప్రధాన కూడలి, పోచమ్మ టెంపుల్ దగ్గర మరమ్మతులు చేయిస్తున్న ,1 వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుక తిరుపతి గారు.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర నాగరాజు,కాసర్ల సతీష్, గుగ్గిళ్ళ గణేష్, దొంతుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న డౌలే లక్ష్మీ ప్రసన్న సాయి కిరణ్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 06**

శుక్రవారం సాయంత్రం ఖమ్మం పట్టణం 40 డివిజన్లో నివాసం.ఉంటున్ననాయకురాలు నూర్జహాన్ కుమారుడు ఎస్ డి .సిరాజ్ మూడు రోజుల క్రితం అనారోగ్య సమస్యతో చనిపోయారు, వారిని పరామర్శించి ఆర్థిక సాయం చేయడానికి ఖమ్మం పట్టణ మాజీ మార్కెట్ చైర్మన్ డౌలే లక్ష్మీ ప్రసన్న -సాయికిరణ్ తమ వంతు ఆర్థిక సాయం గా రూ 5,000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ,40 డివిజను బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు చంటి (వాజిద్) , హమీద్. అక్రమ్ , ఎస్.కె గౌస్ మరియు 39వ డివిజను బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ డి. సాజిద్ సి హెచ్. నరసారాం పండిట్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ యాంత్రీకరణ పథకమును రైతులు వినియోగించుకోవాలి

**నెక్కొండ 06 మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండలంలోని మార్కెట్ లో ఉన్న రైతు వేదికలో నర్సంపేట నియోజకవర్గ స్థాయి వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పథకమును నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇందులో భాగంగా రైతులకు రోటవేటర్లు, స్ప్రేయర్లు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాలు, 11 నాగళ్ళ కల్టివేటర్ మొదలైన 86 రకాల వివిధ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) లో భాగంగా, వ్యవసాయంలో రైతులకు సామర్థ్యం, నైపుణ్యత పెంపు మరియు మద్దతు సేవలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీ పై నామ మాత్రపు గానే



రైతులకు అందించడంజరిగిందనీ అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించిందనీ, 16.5 లక్షల రూపాయలతో 86 మంది రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీ పై అందించడం జరిగిందనీ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం నియోజకవర్గములో రైతులకు 95 లక్షల రూపాయల విలువగల సబ్సిడీ యంత్ర పరికరాలను ప్రభుత్వం కేటాయించిందనీ అన్నారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి నియోజకవర్గ రైతులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఆత్మ పథకము ద్వారా సరికొత్త సాంకేతిక విధానాలను, రైతులు అవగాహన చేసుకుని వ్యవసాయంలో సత్ఫలితాలు, లాభాలు పొందాలనీ అన్నారు. అనంతరం రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులకు ప్రతి అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తుందనీ అన్నారు. సబ్సిడీ ద్వారా పొందిన యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలనీ, ఆత్మ తరపున వ్యవసాయ శాఖ రైతులకు నిర్వహించే వివిధ రకాల శిక్షణ సందర్శన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆత్మ వరంగల్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ నిర్మల మాట్లాడుతూ ఎగుమతికి అనువైనటువంటి వరిలో సన్న రకాలను, వచ్చే వానకాలం నుండి రైతులు ప్రత్యేకంగా దృష్టి సారించి సాగు చేయాలని, వ్యవసాయమే కాకుండా అనుబంధ రంగాలైన వివిధ రంగాలలో కూడా ఆత్మ శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యం పెంచుకొని, విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేసి అధిక లాభాలను అర్జించాలని, కూలీల కొరత ఉన్న నేపథ్యంలో, అధునాతన వ్యవసాయ యంత్ర పరికరాల ద్వారా కూలీల కొరతను అధిగమించి వ్యవసాయంలో విజయాలు సాధించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, నెక్కొండ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఖానాపూర్, నర్సంపేట నియోజకవర్గ 6 మండలాల యంత్ర పరికర లబ్ధిదారులు, ఆత్మ నియోజకవర్గ కమిటీ సభ్యులు, నెక్కొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం మున్సిపాలిటీలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' శుభారంభం

### మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో

**పటాన్ చెరు / ( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

మార్చి 6న పటాన్ చెరు పరిధిలో ఈ ప్రత్యేక కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమ వివరాలుసంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. నూతన చైర్మన్ కుసంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు కిరిటాల లక్ష్మి, మల్లేపల్లి శ్రీనివాస్ వంటివారు పాల్గొని వార్డుల వారీగా ప్రజల వినతులు స్వీకరించారు.

**ప్రధాన లక్ష్యాలు**

పారిశుధ్య పనులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, చెత్త సేకరణ, డ్రైనేజీ క్లీనింగ్‌ను ముమ్మరం చేస్తున్నారు. వర్షాకాలానికి ముందు డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు దోమల నాశనం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చర్యలు చేపట్టారు. నేపథ్యంతెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'ను 10 థీమ్‌లతో అమలు చేస్తోంది. ఇంద్రేశం మున్సిపాలిటీ 2025లో ఏర్పడి, 2026 మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.






## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**


రాబోయే, రాయబోయే పదవ తరగతి పరీక్షలలో పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి, ఏ విధంగా ప్రిపరేషన్ చేసుకోవాలో మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం నాడు గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థుల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొదటగా పరీక్షలలో ఇచ్చిన ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాదానాలు వ్రాయాలని అప్పుడే మంచి మార్కులు రావడానికి అవకాశం ఉంటుందని ఎంఈఓ అన్నారు. అలాగే పరీక్షలు వ్రాసే సమయంలో ఆహార, ఆరోగ్య విషయాలలో పలు జాగ్రత్తలు తీసుకొని, పరీక్షలు మంచిగా వ్రాసి, మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్, ఎం కొండలు పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా కార్యదర్శిగా బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల మార్చి 6 మన నేషనలిస్ట్ వాయిస్**

ఉప సర్పంచ్ పోరం జిల్లా జిల్లా కార్యదర్శిగా బుర్ర వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోట్ల కార్తీక్ తెలిపారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉప సర్పంచ్ ల సమావేశంలో ఏకగ్రీవంగా వెంకటేష్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు వెంకటేష్ గౌడ్ విద్యార్థి దశ నుండి విద్యా సమస్యలపై పోరాటాలు చేశాడని రాజకీయం లో క్రియాశీలకంగా ఉంటూ ఇప్పటివరకు ప్రస్తుత బీజేపీ చిట్యాల మండల అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాడని ఆయనను ఎన్నుకోవడం జరిగిందని బోట్ల కార్తీక్ అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కరించే దిశగా పనిచేస్తానని నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# సంపాదకీయం

## ఈ యుద్ధం ముగిసేదెలా ?

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్దానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్దాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వసం

**వైసిపి వల్ల 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం**

**ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ. 3.32లక్షల కోట్ల బడ్జెట్**

**పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

**వైసిపి విద్యుత్ కొనుగోళ్లతో రూ.12,250కోట్ల నష్టం**

**విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్లు నష్టం**

**రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగం**

**రాష్ట్రాన్ని నిలబెట్టాలనే కూటమి కోసం పాటుపడ్డా**

**ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):



జగన్ హయాంలో ఆర్థిక విధ్వసం చేసి, ఏపీని గందరగోళంలోకి నెట్టివేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ 30ఏళ్ల వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ అసెబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 3.32లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవటం, పథకాలు ఇవ్వటానికి సీఎం చంద్రబాబుకు ఎంతో ధైర్యం ఉండాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా 'నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదని... భావితరాల కోసం' అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తులను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. బడ్జెట్ లో చంద్రబాబు దూరదృష్టి, దక్షత, దార్శనికత అడుగడుగునా ఉందని కొనియాడారు. వైసీపీ హయాంలో చేపట్టిన విద్యుత్ కొనుగోళ్ల కారణంగా డిస్కంలకు రూ. 12,250కోట్ల నష్టం వచ్చిందని చెప్పుకొచ్చారు. కరెంట్ సరఫరాలో కూడా ఇబ్బందులు వచ్చాయని వివరించారు. రూ.1.29 లక్షల కోట్లు విద్యుత్ సంస్థలు నష్టపోయాయని.. ఆ భారాన్ని ప్రజలపై మోపారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ చార్జీలు రద్దు చేసి ట్రూడౌన్ పేరిట ఛార్జీలు తగ్గించామని ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వం రూ.9లక్షల కోట్ల మేర అప్పులు తమపై ఉంచి వెళ్లిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రూ.35వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని.. అందులో రూ.25వేల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా రూ.7వేల కోట్లకు పైగా జత చేశామని వెల్లడించారు. గతంలో వైసీపీ రాష్ట్ర వాటా ఇవ్వకపోవటం వల్ల రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగమయ్యాయని చెప్పుకొచ్చారు. వైసీపీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వంలో ప్రారంభించామని తెలిపారు. జలజీవన్ మిషన్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీకి 11మంది సభ్యులున్నా 11వందల మంది ఉన్నట్లుగా మాట్లాడుతారని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలు కూడా ప్రజలు నిజాలని బలంగా నమ్మే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఇతరుల స్వేచ్ఛను, హక్కులను హరించటం తమ హక్కని వైసీపీ భావిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి అసభ్య పదజాలంతో మాట్లాడే వారిని కట్టడి చేయాలని కోరారు. దోపిడి చేసే దొంగ పోలీసులను చూసి.. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ అండ్ కో తీరు ఉందని సెటైర్లు గుప్పించారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు.కల్తీ వాళ్లే చేస్తారని... నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై మోపుతారని పవన్ కల్యాణ్ ఆగ్రహించారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలవాలన్నా.. అన్ని కులాల వాళ్ల ఓట్లు వేయాల్సిందేనని తెలిపారు. ఈ మధ్య కొందరు ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటే రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం దాటకపోతే ఏపీ విచ్చిన్నమవుతుందని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా మనమే చెప్పాలని అన్నారు. లేకపోతే ఎంత బ్జడెట్ పెట్టినా ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. పోలవరం, అమరావతిని వైసీపీ పక్కన పెట్టిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి నేతలందరం ఐక్యంగా ముందుకెళ్దామని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కూటమి చాలా బలంగా ఉండాలనేది తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. ఏపీ అభివృద్ధి కోసమే 2014లో అలయన్స్ కోసం కష్టపడ్డానని తెలిపారు. 2019లో అది సాధ్యం కాలేదని.. 2024లో మరోసారి వెనక్కు తగ్గి పొత్తు పెట్టుకున్నానని ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే మనలో ఏదైనా చిన్నచిన్న సమస్యలున్నా సర్దుకోవాలని దిశానిర్దేశర చేశారు. రాజ్యాంగంలోని మూడు వ్యవస్థలు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. ఏ వ్యవస్థలో లోపాలు ఏర్పడినా ప్రజలకు సేవ చేయటంలో ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. జగన్ అండ్ కో కుట్రలను ఎదుర్కోవాలంటే మనం కలిసి ఉండాలని పవన్ కల్యాణ్ సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిధులను పారదర్శకంగా ఖర్చు చేశామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ఎవరొచ్చినా వారు అడిగింది ఇవ్వటానికి తాను ప్రయత్నించానని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా తన శాఖల తరపున ఇచ్చిన నిధుల వివరాలు అందజేస్తున్నానని తెలిపారు. బడ్జెట్ వస్తుందంటే ప్రతి ఒక్కరూ ఎన్నో ఆశలు పెట్టుకుంటారని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 15సంవత్సరాలు ఏపీ కోసం కూటమి పని చేస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి బలంగా ఉండాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని అన్నారు. మంత్రులు కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ తమ శాఖల్లో బాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. పర్యాటక రంగంలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ధాన్యం రైతులకు 24గంటల్లో డబ్బులు జతచేశామని వెల్లడించారు. మూడువేల గ్రామాల్లో తాగునీటి సమస్య గుర్తించామని... అక్కడ తొలి ప్రాధాన్యంగా నీరు ఇస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీవ్యాప్తంగా 48వేల జనావాసాల్లో సురక్షిత తాగునీరు ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2019 నుంచి 2024 మధ్య ఉపాధి హామీ పథకంలో రూ. 610కోట్లు రోడ్ల కోసం ఖర్చు చేశారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.3,853కోట్లు రోడ్ల కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఐదేళ్లలో 880 కిలోమీటర్లు సీసీ రోడ్లు వేస్తే మనం 6వేల కిలోమీటర్లు వేశామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్ని రోడ్లు 8,500 కిలోమీటర్లు వేస్తే... మనం రెండేళ్లలో 17,500 కిలోమీటర్ల రోడ్లు వేశామని తెలిపారు. చిట్టచివర్లో ఉన్న ప్రజానీకానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంతో తాము పనిచేశామని పేర్కొన్నారు. ఇన్ని కష్టాలు, నష్టాలున్నా 11.75 ఆర్థిక వృద్ధిరేటు చూపించిన సీఎం చంద్రబాబుకు అభినందనలు. కోటి 11లక్షల సివిల్ కేసులు, 3కోట్లకు పైగా క్రిమినల్ కేసులు దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నాయని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ చెప్పారని అన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని గవర్నర్ సూచించారన్నారు. మన వద్ద ఉన్న కోర్టుల సంఖ్య, సిబ్బంది సంఖ్య ప్రకారం ఈ కేసులు ఎప్పటికీ పరిష్కారమవుతాయో చెప్పలేమని అన్నారు. చాలా కోర్టుల్లో కనీస సౌకర్యాలు లేవని.. మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు లేవని... న్యాయశాఖకు సరిపడా నిధులు బ్జడెట్‌లో కేటాయించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ బ్జడెట్‌లో 100 కోర్టు గదులకు నిధులు కేటాయించటం సంతోషమని చెప్పుకొచ్చారు. ఎవరిపైన కేసు నమోదైనా అది వ్యక్తిగతం కాదని.. వారి కుటుంబం పైనా ప్రభావం చూపిస్తుందని తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని గవర్నర్ సూచించారని అన్నారు. కోర్టుల్లో మౌలిక సౌకర్యాలు, సాంకేతిక వ్యవస్థ ఏర్పాటు చేయటం అత్యవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అసోంలో కూలిన సుఖోయ్ యుద్ధవిమానం

**ఇదదరు పైలట్లు దుర్మరణం**

**ఒకరు ఆపరేషన్ సిందూర్ పైలట్ పూర్వేశ్ దురాగ్కర్**

న్యూఢిల్లీ,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ )

:అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ జెట్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు. అస్సాంలో ప్రమాదం జరగడానికి ఒక రోజు ముందు తన కొడుకుతో మాట్లాడినట్లు రవీంద్ర తెలిపారు. ఇంతలోనే ఇలా జరిగిందంటూ కన్నీరుమున్నీరయ్యారు. తన కొడుకు భారత వైమానిక దళంలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వేష్ ఎప్పుడు మాట్లాడినా యుద్ధ విమానాలను నడిపిన తన అనుభవాన్ని, ఐఏఎఫ్ జెట్‌ల వేగం గురించి ఎంతో ఆసక్తిగా చెబుతుండేవాడని.. తన సహోద్యోగులను ఎంతో గౌరవించేవాడని రవీంద్ర తెలిపారు. 'నా కొడుకు దేశ సేవలో తనను తాను త్యాగం చేసుకున్నాడు. పూర్వేష్ తన కలను నెరవేర్చుకున్నాడు. కానీ, తను కోరుకున్నంతగా దేశానికి సేవ చేయలేకపోయాడు. కేవలం 4 సంవత్సరాలు మాత్రమే పని చేశాడు. పది రోజుల క్రితం మా ఇంటికి వచ్చాడు. తిరిగి విధుల్లోకి చేరిన తరువాత ఇలా జరిగింది.' అంటూ రవీంద్ర విలపించారు. ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్, స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ శిక్షణా మిషన్‌లో ఉన్నారు. జోర్హాట్ వైమానిక స్థావరం నుండి వీరి జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కనిపించకుండా పోయింది. సాయంత్రం 7:42 గంటలకు సుఖోయ్‌తో కమ్యూనికేషన్ కోల్పోయినట్లు తెలిపిన అధికారులు.. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కర్ ఈ తోయిబాలో భాగమైన రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే భారత భద్రతా దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తరువాత పాకిస్థాన్.. భారత్‌పై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులకు తెగబడగా.. భారత రక్షణ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయి. ప్రతిదాడులతో పాక్‌ను షేక్ చేశాయి. మే 10వ తేదీన ఇరు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించారు. దాంతో ఆపరేషన్ సిందూర్ నిలిచిపోయింది.

# సివిల్స్ ఫలితాలు విడుదల సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు

**అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్**

న్యూఢిల్లీ,మార్చి6

( మన నేషనలిస్ట్ వాయిస్ ):

సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్‌ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుడారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక,99 రోజుల కార్యాచరణ ప్రణాళిక









## కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కలెక్టర్ సత్య ప్రసాద్..

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 06 ( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాలలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యంగా పట్టణ పరిశుభ్రత (శానిటేషన్ ) అంశంపై చర్చించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు వార్డుల్లో తిరిగి డ్రైనేజీ వ్యవస్థ, నల్లా నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. అలాగే వార్డుల్లో నిర్మాణ దశలో




ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కూడా పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ, గృహ నిర్మాణం వంటి ముఖ్యమైన సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు కూడా అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమన్వయంతో అమలు చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రత్యేకంగా పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం, కార్యాలయాల పరిశుభ్రత, పన్నుల వసూళ్లు, ఫైళ్ల క్లియరెన్స్,తాగునీటి సరఫరాను నిరంతరం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను వార్డుల సందర్శన ద్వారా గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి శాఖ సమర్థవంతంగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ కమిషనర్ స్పందన, కౌన్సిలర్లు పంబల సుజాత రాము, బదుగు పద్మ స్వప్న గిరిధర్ మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణ అభివృద్ధికి హైదరాబాద్ వెళ్లిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :**

నిర్మల్ పట్టణ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని, మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య, వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి శుక్రవారం హైదరాబాదులో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వారు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో పాటు పలువురు నాయకులను కలిసి, పట్టణ సమస్యల పరిష్కారం, అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపుపై చర్చించారు. ఈ పర్యటనలో వారు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలిసి, నిర్మల్ పట్టణానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రి వేణుగోపాల చారి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్, వైస్ చైర్మన్ కోరారు. పట్టణ మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అభివృద్ధి పనులకు ఈ నిధులు దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులను సమన్వయం చేసి, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లినందుకు సుదర్శన్ రెడ్డికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని రకాల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి ప్రతిస్పందిస్తూ సుదర్శన్ రెడ్డి నిర్మల్ పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు చైర్మన్ అప్పల కావ్య, వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి తెలిపారు. ఈ పర్యటన నిర్మల్ అభివృద్ధికి ఒక సానుకూల పరిణామమని వారు పేర్కొన్నారు.



# బదిలీపై వెళ్తున్న నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కు ఘనంగా వీడ్కోలు

## కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రశంసలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :**

నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పనిచేసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీ అయిన ఫైజాన్ అహ్మద్ కు నిర్మల్ కలెక్టరేట్ లో గురువారం రాత్రి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఫైజాన్ అహ్మద్ సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ ఫైజాన్ అహ్మద్ స్థానిక సంస్థల బలోపేతానికి, పల్లె, పట్టణ ప్రగతి, ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు వంటి కార్యక్రమాలలో విశేష కృషి చేశారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించే తత్వం ఆయన సొంతమని ప్రశంసించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కూడా ఆయన అదే స్ఫూర్తితో పనిచేసి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని, జిల్లా అభివృద్ధిలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉందని తెలిపారు. విధుల నిర్వహణలో తనకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది కూడా ఫైజాన్ అహ్మద్ తో తమకున్న అనుబంధాన్ని, ఆయన అందించిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఫైజాన్ అహ్మద్ దంపతులను పూలమాల, శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విదేశాల్లో చదివే విద్యార్థులకు అండగా అబ్రోడు





## ఆబ్రోడు సంస్థను సంప్రదించి మీ కలలను నిజం చేసుకోండి

## అబ్రోడు సంస్థ అధినేత హరీష్

## అబ్రోడు ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ కళాశాలలో క్యాంపు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :**

విదేశాల్లో చదివే ఔత్సాహిక విద్యార్థులకు అబ్రోడు అండగా ఉంటుందని, తమ అబ్రోడు సంస్థను సంప్రదించి విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలని అబ్రోడు సంస్థ అధినేత హరీష్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి మండలం పసల్వాది ఎమ్మెన్నార్ కళాశాలలో అబ్రోడు సంస్థ ఆధ్వర్యంలో జరిగిన స్టడీ క్యాంపులో సంస్థ అధినేత హరీష్ శుక్రవారం పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల చదువు పట్ల విద్యార్థులకు నిర్దేశం చేశారు. అమెరికా, ఆస్ట్రేలియా, హాంగ్ కాంగ్, చైనా యూరోప్ దేశాలలో అబ్రోడు సంస్థ వారి ప్రచారంలో భాగంగా అందిస్తున్న విద్యా విధానం ఎంతో బాగుందని తెలిపారు. మంచి ఆలోచనలతో సంస్థ ఉంది కాబట్టి చదువుకోవాలని అనుకున్న, ఉద్యోగాలు చేయాలనుకున్న తమ యొక్క సంస్థను కన్సల్టింగ్ అయినట్లయితే ఇష్టమైన విదేశాలకు పంపడానికి సిద్ధంగా ఉన్నామని హరీష్ తెలియజేశారు. ఇట్లాంటప్పుడు మంచి అవకాశాలను విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసికట్టుగా అబ్రాడ్ సంస్థను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ చదివే అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. అబ్రోడు సంస్థ ద్వారా అందరూ విద్యార్థులు కలిసికట్టుగా ఉండి చదువుకోలేని దృఢ సంకల్పంతో విదేశాల్లో తమ యొక్క సంస్థ ద్వారా పంపించడం జరుగుతుందని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాల కోసం మంచిగా చదువుకోవాలని అబ్రోడు సంస్థ అధినేత హరీష్ తెలిపారు.

# అయోధ్యలో అమితాబ్ భూమి కొనుగోలు

## రూ.35 కోట్లతో 2.67 ఎకరాల భూమి సేకరణ

**అయోధ్య,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక నగరం అయోధ్యలో బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ భారీ పెట్టుబడి పెట్టారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హౌస్ ఆఫ్ అభినందన్ లోధా నుంచి రూ.35 కోట్లతో 2.67 ఎకరాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని కొనుగోలు చేశారు. సంబంధిత లావాదేవీని శుక్రవారం పూర్తి చేసినట్లు లోధా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. అయోధ్యలో అమితాబ్ ఇప్పటికే పలు పెట్టుబడులు పెట్టారు. ఒక్క లోధా ప్రాజెక్ట్‌ల్లో మూడు చోట్ల, మొత్తంగా అయోధ్యలో నాలుగు చోట్ల పెట్టుబడులు పెట్టారు. అయోధ్య రామ మందిరానికి దగ్గర్లో లోధా సంస్థ అభివృద్ధి చేసిన సరయు ప్రాజెక్ట్‌లో 2024 జనవరిలో అమితాబ్ తొలుత స్థలం కొనుగోలు చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు దగ్గర్లోనే తాజాగా మరో స్థలాన్ని అమితాబ్ తాజాగా కొన్నారు. ఇది కాకుండా 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక ప్లాట్‌ను లోధా నుంచి గతంలో కొనుగోలు చేశారు. అమితాబ్ బచ్చన్ పెట్టుబడుల వెనుక దీర్ఘకాలిక వ్యూహం, అయోధ్యపై ఉన్న ఆయకున్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయని లోధా గ్రూప్ ఛైర్మన్ అభినందన్ లోధా పేర్కొంది. దేశంలో అతిపెద్ద ల్యాండ్ డెవలపర్‌గా ఉన్న హౌస్ ఆఫ్ లోధా.. ఇప్పటికే పలు నగరాల్లో సేవలందిస్తోంది. దేశవ్యాప్తంగా 48 నగరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# అడిషనల్ డైరెక్టర్ మల్లేశ్వరి మృతిపట్ల మంత్రి శ్రీహరి సంతాపం

హైదరాబాద్, మార్చి 06 ( మన నేషనలిస్ట్ వాయిస్ ) :

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ నాగ మల్లేశ్వరి ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం మరణించిన వార్త తెలుసుకున్న మంత్రి హైదరాబాద్ నానకరామ్ గూడ స్పర్శ్ హాస్పైస్ లో భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ఉపాధ్యాయులుగా విద్యార్థులు

మిరుదొడ్డి, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. నిత్యం విద్యార్థులుగా ఉండే వారు శుక్రవారం ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు విద్యా బోధనచేచారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని భాగ్యలక్ష్మి విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కట్ట కృతి, జిల్లా కలెక్టర్గా ముగ్గుల ధనుష్ డీఈవోగా అభినయ్, ఎంఈఓగా ఎబినేజర్, డీఈవోగా హర్షిత్ గౌడ్ ఉపాధ్యాయులుగా దీక్షిత, వర్షిక, అనైక్య, వరుణ్, సందీప్, హృతిక్ లు వారి బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాచర్ల నరసయ్య ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన వారికి బహుమతులు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

దుబ్బాక, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అక్కడి ఆసుపత్రిలో పాత పెండింగ్ ఫైల్స్ క్లియర్ చెయ్యాలని, క్లియర్ చేశాక ఫోటోగ్రఫీ తీసుకుని డాక్యుమెంట్ చెయ్యాలని, 99 రోజుల యాక్షన్ ప్లాన్లో రోజు ఏఏ కార్యక్రమాల నిర్వహణపై ప్రజలకు తెలిసేలా బయట ఒక బ్యానర్ పెట్టుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రి సిబ్బంది సమయ వేళలు పాటిస్తున్నారా ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించేలా కృషి చేయాలని ఆదేశించారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సురేఖ





ఉమ్మడి వరంగల్ బ్యూరో, మార్చి 06 ( మన నేషనలిస్ట్ వాయిస్ ) :

హన్మకొండ, వరంగల్ జిల్లాలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. నూతన దంపతులను ఆశీర్వదించి, వారికి నూతన వస్త్రాలను బహూకరించారు. కాంగ్రెస్ నాయకులు పగడాల సతీష్ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు మంత్రి కొండా సురేఖ నూతన వస్త్రాలు బహకరించి శుభాకాంక్షలు తెలిపారు. అతిథిగా వచ్చిన మంత్రి సురేఖకు ఆహ్వానితులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపురూప క్షణాలను కెమెరాల్లో బంధించారు. కష్టసుఖాల్లో తమ వెంట నడిచే సురేఖమ్మ సదా తమ గుండెల్లో ఉంటుందని వారు భావోద్వేగానికి లోనయ్యారు. తనపై ఎంతో అభిమానం, ఆప్యాయత, అనురాగాలను ప్రదర్శిస్తూ, తన వెంట నడిచే వ్యక్తులు దొరకడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.



# పోరాడుదాం... సాధించుకుందాం...

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం**

**పని ప్రదేశంలో నీళ్లు నీడ కరువు**

**కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**

సదాశివపేట, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా పోరాడు దామని ఉపాధి హామీ పథకాన్ని కాపాడు కుందామని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగడపల్లి మద్దికుంట గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుని వారి గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజు పని కల్పించాలని ప్రతి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కనీసం కూలి రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశానికి పోవడానికి రవాణా కోసం ఖర్చు గడ్డపార సాన పెట్టుకోవడానికి ఖర్చు కూలీల పెట్టుకోవాల్సిన అవసరం వస్తుంది అన్నారు. వచ్చిన కూలి ఖర్చు అయిపోతే కూలీలకు ఏ విధంగా ఆదాయం పెరుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అన్నారు . ఉపాధి కూలీ పని చేస్తున్న ప్రతికూలికి గడ్డపార పారా ఇతర సౌకర్యాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ



పని చేయబట్టి రెండు నెలలు అవుతుందని, ఇంతవరకు కూలి డబ్బులు రాలేదన్నారు. ప్రతి వారం కూలీ డబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని వెంటనే విరమించుకోవాలని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చి పేదల పాలిట శాపంగా తయారు చేసిందన్నారు. నిధులు భారీగా తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం కూలీలు అందరూ కలిసి పోరాటానికి సిద్ధపడాలని అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ , ఉపాధి కూలీలు మధు, సురేష్, బందయ్య, చిన్న గొల్ల మల్లమ్మ, మానెమ్మ, షాను మల్లమ్మ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలతో దళితుల మనుగడకు ముప్పు






**ఉద్యమించేందుకు దళితులు ఏకం కావాలి..**

**-కాంగ్రెస్ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్..**

హైదరాబాద్, మార్చి 06 ( మన నేషనలిస్ట్ వాయిస్

భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ఎండగడుతూ ఉద్యమిం చేందుకు దళితులంతా ఏకం కావాలని ఏఐసీసీ జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీ భవన్లో టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన టీపీసీసీ ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దళితులను అణగదొక్కేందుకు బీజేపీ, ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తున్నదని ఘాటుగా విమర్శించారు. దళితులపై రాజకీయంగానే కాకుండా ఆధ్యాత్మిక పరంగానూ పెత్తనం చెలాయించాలని చూస్తున్నదని, ఈ కుట్రలను తిప్పి కొట్టకుంటే దళితుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలకులు పథకం ప్రకారమే దళితులను విద్యకు దూరం చేస్తున్నారని, ఈ విధానాల ఫలితంగానే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు విద్య దళితులకు, బడుగు బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా తయారయిందని ఆయన విమర్శించారు. గత పన్నెండు సంవత్సరాలలో కేంద్ర బడ్జెట్ లో విద్యకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయిస్తుండటం వల్ల కేంద్ర ప్రభుత్వ విధానమేమిటో తేటతెల్లమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. అందువల్లనే దళితులకు, బడుగు బలహీనవర్గాల పిల్లలకు స్కాలర్ షిప్పులు కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ విద్యా సంస్థలకు నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నారని, తద్వారా పిల్లలు విద్యకు దూరమై కూలీ పనులు చేసుకునే పరిస్థితి కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**12న బాధ్యతల స్వీకరణ**

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 12న గాంధీ భవన్లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దళితులను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని దళిత సంఘాల నాయకులు హాజరవుతారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ విభాగం సమన్వయకర్త శుక్లా, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. ప్రీతం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్, టీపీసీసీ దళిత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఉస్మానియా జాక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి బజార్‌లో హస్తకళల ప్రదర్శన ప్రారంభం

**చేతివృత్తులను ప్రోత్సహించాలి - సినీనటి అమల అక్కినేని..**

**ఇందిరా మహిళా శక్తి బజార్‌లో మహిళా సంఘాలకు ఉచితంగా షాపులు -సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్..**

**ఆదివారం నాడు హస్తకళల ప్రదర్శనను సందర్శించనున్న మంత్రి సీతక్క..**

హైదరాబాద్, మార్చి 06 ( మన నేషనలిస్ట్ వాయిస్

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో ఇండియా హ్యాండ్ మేడ్ కలెక్టివ్ (ఐహెచ్ఎంసి), సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్ ) సంయుక్త ఆధ్వర్యంలో హస్తకళల ప్రత్యేక ప్రదర్శన ప్రారంభమైంది. చేతివృత్తిదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడం, హస్తకళలకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సినీనటి, ఎనిమల్ రైట్స్ కార్యకర్త అమల అక్కినేని, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, టెక్స్టైల్ నిపుణులు, సీసీటీ వ్యవస్థాపక సభ్యురాలు విజయలక్ష్మి నార్నే, వ్యవసాయ శాస్త్రవేత్త, సిఎస్ఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జి. వి. రామంజనేయులు ప్రారంభించారు. అనంతరం ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో పాటు విక్రయాలతో కూడిన ప్రత్యేక ప్రదర్శనను వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అమల అక్కినేని సాంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. భారతీయ సంప్రదాయాలకు ప్రతీకలైన చేతివృత్తులు మన సంస్కృతికి అద్దం పట్టేవని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక కుటుంబాలు తరతరాలుగా చేతివృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, యంత్రాల ఆధిపత్యం పెరగడంతో ఈ వృత్తులు క్రమంగా క్షీణిస్తున్నాయని తెలిపారు. చేతివృత్తుల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పిస్తే కళాకారులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. యువత చేతివృత్తుల వైపు ఆకర్షితులయ్యేలా శిక్షణ, ప్రోత్సాహకాలు అవసరమని సూచించారు. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరా మహిళా శక్తి బజార్‌గా అభివృద్ధి చెందిన ఈ ప్రాంగణం ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురై వివాదాల్లో చిక్కుకుందని తెలిపారు. ఈ స్థలాన్ని వేలం వేస్తే రూ.500 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క మహిళల సాధికారత కోసం దీన్ని మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు చెత్త మైదానంలా కనిపించిన ఈ స్థలాన్ని గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించుకునే కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సుమారు రూ.9 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా లాభాలు నేరుగా ఉత్పత్తిదారులైన మహిళలకే చేరేలా ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళా సంఘాలకు షాపులను ఉచితంగా కేటాయించినట్లు పేర్కొన్నారు. ఐహెచ్ఎంసి తెలంగాణ చాప్టర్‌లో చేతితో నేసిన వస్త్రాలు, సహజ వర్ణాలతో తయారైన దుస్తులు, అలంకరణ వస్తువులు, సహజ ఫైబర్ కళాకృతులు, మట్టి ఆభరణాలు, లాకర్ బొమ్మలు, వంట సామగ్రి, సహజ పదార్థాలతో తయారైన చర్మ సంరక్షణ ఉత్పత్తులు, ప్రత్యేక గిఫ్ట్ కాంబినేషన్లు అందుబాటులో ఉంచారు. భారతీయ చేతివృత్తుల వైభవాన్ని ప్రజలకు పరిచయం చేయడం కోసం ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో పాటు పలు శిక్షణా వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఈ బజార్‌ను సందర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ఐహెచ్ఎంసితో అనుబంధంగా ఉన్న సంస్థలు సుమారు 2,500 మంది గ్రామీణ చేతివృత్తి దారులతో కలిసి పనిచేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఆర్డియుకు చెందిన ఉదయ దైతి, సుకల్ప సంస్థకు చెందిన సర్వాణి, తులా ఆర్గానిక్ క్లాతింగ్‌కు చెందిన జాహ్నవి, ఎలిఫెంట్ ఇన్ యూ సంస్థకు చెందిన అలంకృత, టింక్టోరియా సంస్థకు చెందిన సవిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు హాజరై తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.



# లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు కేసీఆర్ కి ఆహ్వానం

గజ్వేల్, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం (నాచారం గుట్ట) ప్రతినిధులు శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కేసీఆర్ ని కలిసి ఆలయ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరారు. నాచారం గుట్ట క్షేత్రంలో ఈ నెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ ఆలయ చైర్మన్ రవీందర్, కార్యనిర్వహణాధికారి (ఈఓ) రంగాచారి, అర్చక బృందం కేసీఆర్ కి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు కేసీఆర్ కి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బస్టాండా.. డంపింగ్ యార్డా..

**చెత్తతో నిండిన బస్టాండ్**

**అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల విన్నపం**

కొడిమ్యాల, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని బస్టాండ్లో చిలుకవాగు చెత్తను తీసి బస్టాండ్ లో వేయడంతో బస్టాండ్ పరిసర ప్రాంతం డంపింగ్ యార్డ్ను తలపిస్తుంది. ఇది బస్టాండా లేక డంపింగ్ యార్డా అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుండి బస్టాండ్ వినియోగంలో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ లోని చెత్తను తొలగించి బస్టాండ్ వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.




# మంత్రి తుమ్మలను కలిసిన మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, మార్చి 06

( మన నేషనలిస్ట్ వాయిస్ ):

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని శుక్రవారం కరీంనగర్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తో కలిసి మర్యాద



పూర్వకంగా కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వర్ రావు మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెచ్పివి టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం

**(హ్యూమన్ పాపిల్లోమా వైరస్) హెచ్పివి టీకా తీసుకుందాం**

**గర్భాశయ క్యాన్సర్ నుండి మీ బిడ్డలను రక్షించుకోండి**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి**

**హెచ్పివి వ్యాక్సినేషన్ కు సంబంధించిన అవగాహన పోస్టర్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :


హెచ్పివీ టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచమని, హెచ్పీవీ టీకా తీసుకుందాం గర్భాశయ క్యాన్సర్ నుండి మీ బిడ్డలను రక్షించుకుందాం అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి పిలుపునిచ్చారు. మార్చి 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హెచ్పివి టీకాను 14 సంవత్సరాల బాలికలకు ఉచితంగా కొన్ని ప్రత్యేకించిన ఆసుపత్రిలో టీకా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో హెచ్పివి వ్యాక్సినేషన్ సంబంధించిన అవగాహన పోస్టర్ను, జిల్లా కలెక్టర్, డిఎం అండ్ హెచ్ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్లతో పాటు ఆవిష్కరించారు. హెచ్పివి టీకా జిల్లాలోని, జిల్లా ఆస్పత్రి గజ్వేల్, జిజిహెచ్ సిద్దిపేట, ఏరియా హాస్పిటల్ దుబ్బాక, సిహెచ్సి నంగునూరు, చేర్యాలు, సిహెచ్సి హుస్నాబాద్ లో 14 సంవత్సరాల వయసు గల బాలికలకు ఉచితంగా ఈ టీకాను వేయడం జరుగుతుందని, తద్వారా బాలికలను గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని, రుతు స్రావం అవుతున్నప్పటికీ తీసుకోవచ్చని, టీకా తీసుకోవడం ద్వారా ఎటువంటి దుష్ప్రభాలు కలుగవని, ఈ టీకా పూర్తిగా సురక్షితమని, ఈ అవకాశాన్ని 14 సంవత్సరాల వయసు గల బాలికల తల్లిదండ్రులు గమనించి పైన తెలుపబడిన ఆయా టీకా కేంద్రాల్లో మార్చ్ 31 వ తేదీ వరకు టీకా తీసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ధనరాజ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దీప్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# నేడు చీకోడ్ లో కళా జాత

దుబ్బాక, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

దుబ్బాక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "మన ఊరు మన అంగన్వాడీ" కార్యక్రమంలో భాగంగా చీకోడ్ గ్రామంలో ఈ నెల 7న సాయంత్రం కళా జాతను నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో అందుతున్న అంగన్వాడీ సేవలు, ఆవశ్యకతపై ప్రత్యేకంగా శిక్షణ పొందిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. అంగన్వాడీ పిల్లలతో ఆటా పాటలు, జనరల్ నాలెడ్జ్ లాంటి కార్యక్రమాలు ఉంటాయి. కార్యక్రమం మొదలు నుంచి చివరి వరకు రసవత్తరంగా జరిగే ఈ కార్యక్రమానికి గ్రామంలోని యువతి యువకులు, విద్యార్థులు, కిషోర బాలికలు, మహిళలు, పెద్దలు, కుటుంబసమేతంగా అధిక సంఖ్యలో హాజరై అంగన్వాడీ సేవలపై అవగాహన పెంచుకోవాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొమిరే నరేశ్, ఉప సర్పంచ్ కొంగరి కొండల్ రెడ్డి, వార్డు సభ్యులతో పాటు సిడిపిఓ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శిరీష్, సెక్టార్ సూపర్వైజర్లు చంద్రకళ స్వరూప, రాజేశ్వరి, శ్రీలేఖ, రిలయన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడి టీచర్లు విజయ, విజయ లక్ష్మి, యశోద, ఆశా వర్కర్లు జయమ్మ, కవిత, కనకవ్వ తదితరులు పాల్గొననున్నారు.



# నిర్మల్ నూతన అదనపు కలెక్టర్‌కు మున్సిపల్ ప్రతినిధుల ఘన సన్మానం


నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును మున్సిపల్ చైర్పర్సన్ అప్పాల కావ్య, వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ప్రతినిధులు తెలిపారు. నిర్మల్ మున్సిపల్ ప్రతినిధులు, ఛైర్పర్సన్ అప్పాల కావ్య, వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా, నిర్మల్ పట్టణ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపాలిటీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఛైర్పర్సన్ అప్పాల కావ్య తెలిపారు. పట్టణ అభివృద్ధికి పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె అదనపు కలెక్టర్‌ను కోరారు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీ, నిర్మల్ పట్టణ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇరు పక్షాలు కలిసి పనిచేయడానికి సుముఖత వ్యక్తం చేశాయి.



# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి





## రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 06, ౦ మన నేషనలిస్ట్ వాయిస్ :

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, 'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు మెరుగ్గా అందేలా చూడాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ నిర్వహణపై



సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్దేశించిన లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రతా పనులు చేపట్టాలని, పెండింగ్ ఫైల్స్ ను పరిష్కరించాలని ఆదేశించారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యారోగ్య కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన వంటివి చేపట్టాలని సూచించారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సంయుక్త భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షిస్తామని, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పాల్గొనాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

## సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు

## అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

## 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం

## 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం

## పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం


## స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్

## లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా

## అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడిం చారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నీస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. యోగా, నేచురోపతి లాంటి అంశాలను మేళవించి ప్రజారోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారని.. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. మావో యిస్టులను కట్టడి చేశామని.. ఫ్యాక్షనిజాన్ని రూపుమాపామని తద్వారా ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చిందని.. 'పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రతకు వెళ్లిన ఎస్ఐ గాయపడేలా పర్యటనలు ఉంటాయా? గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకునే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?' అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.




# వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు

నూతనకల్, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటూ నిరంతర సాధన చేస్తే లక్ష్యాలను ఆదుపుచ్చుకోవచ్చని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు శుక్రవారం నూతనకల్ మండల పరిధి మేరీస్ హై స్కూల్ స్థానిక ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బందితో కలిసి ఎస్సై సిబ్బందితో కలిసి సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం ధైర్యం కల్పించారు. లక్ష్యం కోసం నిరంతర సాధన చేయాలని శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మంచి ఫలితాలు సాధించాలని. నిరంతర సాధన చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుతారని క్రింది స్థాయిలోనే కష్టపడటం అలవాటైతే పై తరగతులకు పోతే సులభతరం అవుతుందని గుర్తు చేశారు.





# పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## మైనార్టీ నాయకుడు అక్బర్ హుస్సేన్

సదాశివపేట, మార్చి 6, మన నేషనలిస్ట్ వాయిస్ :

సదాశివపేట పట్టణంలోని ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణ బిఆర్ఎస్, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం పిట్టలకేరిలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు మైనార్టీ నాయకుడు మాజీ కోఆప్షన్ సభ్యులు అక్బర్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రంజాన్ పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పట్టణంలోని ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం, మున్సిపల్ కౌన్సిలర్ నసీరుద్దీన్, కలిమి పటేల్, మైనార్టీ అధ్యక్షుడు కామెల్, లతీఫ, జలీల్, ఖాజా, వాహబ్, యాదుల్, మోబిన్, మోయుద్దిన్, జబ్బర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక"

## కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ

సదాశివపేట, మార్చి 06, మన నేషనలిస్ట్ వాయిస్ :

సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని సదాశివపేట మున్సిపాలిటి చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ రేణుక 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత, అనిత శజ్జిభాయ్, మున్సిపల్ కమిషనర్ శివాజి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సదాశివపేట మున్సిపాలిటీ కమిషనర్ శివాజి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి విద్యార్థి, విద్యార్థిని చురుకుగా పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, కళాశాల ప్రాంగణాన్ని అందంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాలలో మార్చి 6 నుండి మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ కార్యకలాపాలు, విభాగాల శుభ్రపరిచే కార్యక్రమాలు, ఫైల్స్ వెరిఫికేషన్, బీరువాలు శుభ్రపరచడం, కార్యాలయాల్లో ఫైల్స్‌ను సక్రమంగా అమర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పులిమామిడి మమత, శజ్జి భాయ్, అనిత విష్ణువర్ధన్ రెడ్డి , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు. పురపాలక సంఘాలతో కలిసి మొత్తం 99 రోజుల ప్రణాళికతో ఈ కార్యక్రమం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు, డాక్టర్ మురళీకృష్ణతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.



# సివిల్ సర్వీసెస్‌లో ఎస్సీ స్టడీ సర్కిల్ విద్యార్థుల ప్రతిభ

## స్టడీ సర్కిల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులకు ర్యాంకులు

## జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం రాష్ట్రానికి గర్వకారణం

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

దళిత వర్గాల యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025 తుది ఫలితాల్లో తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆశిష్ దేశవ్యాప్తంగా 676 ర్యాంక్ సాధించగా, ములుగు జిల్లాకు చెందిన ఆ. ప్రవీణ్ కుమార్ 793 ర్యాంక్ సాధించారు. వీరికి ఇండియన్ పోలీస్ సర్వీస్ పొందే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. గత సంవత్సరం మే నెలలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షల్లో తెలంగాణ ÷ూఅ స్టడీ సర్కిల్‌కు చెందిన 27 మంది విద్యార్థులు అర్హత సాధించి, ఆగస్టులో జరిగిన మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అందులో 7 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు అర్హత సాధించగా, చివరకు ఇద్దరు తుది ఎంపిక సాధించడం గర్వకారణమని మంత్రి అన్నారు. ఇటీవల ప్రకటించిన తెలంగాణ గ్రూప్?ఎ ఫలితాల్లో కూడా తెలంగాణ ÷ూఅ స్టడీ సర్కిల్ విద్యార్థులు దాదాపు 33 ర్యాంకులు సాధించడం సంస్థ శిక్షణ నాణ్యతకు నిదర్శనమని మంత్రి వివరించారు. సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... దళిత వర్గాలైన నిరుద్యోగ యువతకు ఉన్నత స్థాయి శిక్షణ అందించి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఎక్కువ మంది ఎంపిక కావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన నిధులు, సదుపాయాలను సమయానికి అందిస్తూ అన్ని విధాలా సహకరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రికి మంత్రి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని దళిత అట్టడుగు వర్గాల నుండి మరింత మంది యువత సివిల్ సర్వీసెస్ వంటి అత్యున్నత పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, ఈసారి ఎంపికైన ఆశిష్ మరియు ప్రవీణ్ కుమార్‌లకు మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి విజయం భవిష్యత్తులో మరెందరో యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించి వివిధ పోటీ పరీక్షల్లో అగ్రస్థానాలు సాధించేలా కృషి చేసిన తెలంగాణ ÷ూఅ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీ ం. నరసింహ రెడ్డి మరియు సంస్థ సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి ఫలితంగా తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు చెందిన పేద అభ్యర్థులు ఇప్పటివరకు 1000కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన పేర్కొన్నారు.


# యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

## అసలు యుద్ధం మొదలయ్యిందే ఇప్పడు

## అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం

వాషింగ్టన్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.



# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

## లొంగిపోవాల్సిందేనన్న ట్రంప్

వాషింగ్టన్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ బేషరుతుగా లొంగిపోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్టు పెట్టారు. ఇరాన్‌తో యుద్ధం మొదలై నేటికి 7వ రోజు కావడంతో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ లొంగిపోయిన అనంతరం దేశాన్ని ముందుకు నడిపించే నాయకత్వ ఎంపిక ఉంటుందని అన్నారు. ఆ తరువాత ఇతర మిత్రదేశాలతో కలిసి తాము ఇరాన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఇరాన్‌కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే, ఇరాన్ యుద్ధంపై ఐరోపా దేశాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ యుద్ధానికి యస్ చెప్పేది లేదని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంఛెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఒక అసాధారణ తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడులకు వీలుగా స్పెయిన్ దక్షిణ భాగంలో సైనిక స్థావరాలను కలిసి నిర్వహిద్దామన్న ట్రంప్ ఆఫర్‌ను కూడా ప్రధాని శాంఛెజ్ తిరస్కరించారు. ఇక యుద్ధం ఇలాగే మరో రెండు మూడు వారాల పాటు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఖతర్ ఇంధన శాఖ మంత్రి తాజాగా హెచ్చరించారు. బ్యారెల్ ముడి చమురు ధర 150 డాలర్లకు చేరే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు.

# నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

## రైసినా డైలాగ్-2026’ సదస్సుకు హాజరు

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. దేశ రాజధానిలో జరిగే ప్రతిష్టాత్మక ’రైసినా డైలాగ్-2026’ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి టూర్ షెడ్యూల్ ఖరారైంది. శనివారం ఉదయం 10:50గంటలకు చంద్రబాబు నాయుడు ఢిల్లీ బయలుదేరుతారు. ఢిల్లీకి చేరుకున్న అనంతరం మధ్యాహ్నం 2గంటలకు ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో రైసినా డైలాగ్-2026 సదస్సులో పాల్గొంటారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైసినా డైలాగ్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ఫిన్లాండ్ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సహా 110 దేశాలకు చెందిన 2,700మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ’జియో పాలిటిక్స్- జియో ఎకనామిక్స్’ అంశం ఆధారంగా చర్చలు సాగనున్నాయి. సదస్సులో ’సాంకేతికత- సుపరిపాలన- భవిష్యత్’ అనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఉపన్యాసం చేయనున్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత విధాన నిర్ణయాలు, డిజిటల్ పౌర సేవలు వంటి అంశాలను వివరించనున్నారు. అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు అనుసరిస్తున్న నిర్ణయాలను వారికి తెలపనున్నారు సీఎం చంద్రబాబు.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

## కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి జస్టిస్ లీసా గిల్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టులో తొలుత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ హైకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రికార్డు సృష్టించనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

వనపర్తి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

వనపర్తి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏదుల మండల కేంద్రం సమీపంలో ఓ ఆటో ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారిని వెంకటయ్య (50), సుమిత్ర (42)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వనపర్తి జిల్లా పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానిక ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

# లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

## నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఏపీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో పలువురి నిందితుల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు సంబంధించిన రూ.441 కోట్ల ఆస్తులను శుక్రవారం అటాచ్ చేసింది ఈడీ. ఈ మొత్తంలో స్థిర, చరాస్తులు ఉన్నాయి. షెల్ కంపెనీల ద్వారా రూ.104 కోట్లు వీరు కొల్లగొట్టారంటూ ఈడీ వివరించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. అటాచ్ చేసిన జాబితాలో బ్యాంక్ బ్యాలెన్స్‌లు, ఫిక్స్ డ్ డిపాజిట్లు, భూములు ఉన్నాయి. ఇక కసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. బూనేటి చాణక్యకి సంబంధించిన సంస్థల ఆస్తులను అటాచ్ చేసింది. దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థల ఆస్తులను అటాచ్ చేశారు. అలాగే మనీ లాండరింగ్ కేసులో భాగంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. తాత్కాలికంగా ఈ ఆస్తులను అటాచ్ చేసింది. హైదరాబాద్ ఈడీ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ చర్యలు తీసుకుంది.

# తిరువూరులో ఉద్రిక్తత

## 144 సెక్షన్ విధింపు

తిరువూరు,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఎన్టీఆర్ జిల్లాతిరువూరు నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరువూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై టీడీపీ, విపక్ష వైసీపీ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇరు వర్గాల కీలక నేతలు ’బోసు బొమ్మ’ సెంటర్‌లో చర్చకు వెళ్తున్న విషయం తెలుసుకొని పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అనంతరం ఇరు వర్గాలను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోస్ బొమ్మ సెంటర్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. గత రెండు రోజులుగా తిరువూరు పట్టణంలో టీడీపీ-వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. నేతలు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. ఇరు వర్గాల నేతలకు స్థానిక తహశీల్దార్ నచ్చజెప్పాలని చూసినా వినకపోవడంతో తిరువూరు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. ప్రజలు గుంపులుగా ఉన్నా, ఉద్రిక్తతలకు కారణమయ్యే ర్యాలీలు, సభలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

## స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

## సింఘ్వీ, వేం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లే

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది. ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు. వివాదరహితుడు కూడా కావడంతో.. ఆయన వైపు అధిష్ఠానం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

# అమెరికా ఆస్తులపైనే మా దాడులు

## అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు

## ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే

న్యూఢిల్లీ,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

పశ్చిమాసియాలోని అమెరికా ఆస్తులపై మాత్రమే తాము దాడులు చేస్తున్నామని ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే వెల్లడించారు. తమ దాడుల వల్ల పొరుగున ఉన్న అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో తన దేశం చేపడుతున్న చర్యలను ఆయన సమర్థించారు. యూఎస్ ఆస్తులనే మేం లక్ష్యంగా చేసుకుంటున్నాం. అందుకే మా దాడుల వల్ల అరబ్ దేశాల్లో ప్రాణనష్టం సంభవించలేదని ఖతీబ్జాదే అన్నారు. అలాగే ఇటీవల హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనా-75ను యూఎస్ ముంచేసిన సంగతి తెలిసిందే. భారత స్నేహితుల ఆహ్వానం మేరకు ఆ నౌక ఇక్కడికి వచ్చింది. దానిపై అమెరికా దాడి దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. అలాగే దిల్లీ పర్యటనలో భాగంగా ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో ఖమేనీ సహా పాలనావర్గానికి చెందిన పలువురు ఉన్నతస్థాయి వ్యక్తులు చనిపోయారు. వారి మృతితో ఇరాన్ రాజకీయ వ్యవస్థ కూలిపోతుందని ట్రంప్ ప్రభుత్వం వ్యాఖ్యలు చేస్తోంది. వాటిని ఖతీబ్జాదే తోసిపుచ్చారు. తమ దేశ పాలనా నిర్మాణం వ్యక్తులపై కాకుండా వ్యవస్థలపై ఆధారపడి ఉందని స్పష్టంచేశారు. ‘ఇరాన్‌లో రాజ్యాంగం ఉంది. ఎవరెవరు ఏఏ బాధ్యతలు నిర్వహించాలనే దానిపై స్పష్టమైన విభజన ఉంది‘ అని అన్నారు.

# పశ్చిమాసియా యుద్ధంలో బాలలు బలి

## 200 మంది వరకు చనిపోయినట్లు యూనిసెఫ్ ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. యుద్ధం కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. వారిలో చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మొదలైన నాటినుంచి దాదాపు 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని తాజాగా యునిసెఫ్ పేర్కొంది. ఇందులో అత్యధికంగా ఇరాన్‌లో 181 మంది మరణించినట్లు వెల్లడించింది. లెబనాన్‌లో (7), ఇజ్రాయెల్ (3), కువైట్(1)లో మృతి చెందినట్లు తెలిపింది. యుద్ధాలు పిల్లలు ప్రారంభించరు.. కానీ, మూల్యం మాత్రం చెల్లిస్తున్నారు అని వ్యాఖ్యానించింది. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇదిలాఉండగా.. అమెరికా- ఇజ్రాయెల్ తొలిరోజు ఆపరేషన్‌లో ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ఓ బాలికల పాఠశాలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 160 మందికి పైగా విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది. ఈ దాడిపై తాజాగా యూఎస్ దళాలు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ అధికారులు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# ఎనుమాముల మార్కెట్లో మిర్చి రాసులు

## భారీగా తరలి వచ్చిన బస్తాలు

వరంగల్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు భారీగా మిర్చి రావడంతో మార్కెట్ ఎరుపెక్కింది. వరుసగా రెండ్రోజుల నుంచి సుమారు 35 నుంచి 40వేల బస్తాల మిర్చి అమ్మకానికి వచ్చింది. ఈ సీజన్‌లో ఇదే అధికం. దీంతో యార్డులో ఎటు చూసినా మిర్చి బస్తాలే దర్శన మిచ్చాయి. మిర్చి ధరలు గత సంవత్సరంతో పోలిస్తే మెరుగ్గా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మార్కెట్‌లో మంచి నాణ్యత ఉన్న మిర్చికి గరిష్టంగా పలికిన ధరలు ఇలా ఉన్నాయి... తేజ రకం మిర్చి క్వింటాకు రూ.18,800, వండర్‌హాట్ రూ. 35వేలు, యూఎస్.341 రూ.21వేలు, దీపిక రూ. 30వేలు, ఎల్లోమిర్చి రూ.20 వేలు, సింగిల్‌పట్టి రూ.40వేలు, దేశీ మిర్చి రూ.40వేలు, తాలు క్వింటాకు రూ. 12వేలు పలికింది. ఇటీవల చపాట మిర్చి ధరలు బాగా పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు.ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా ఉన్నాయి. గత నెల మొదటి వారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విజయనగరం,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

26వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున మరుపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. గజపతినగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదమానాపురం గ్రామానికి చెందిన రౌతు ధనుంజయ నాయుడు (23) పెదనాన్న కుమార్తె వివాహం శుక్రవారం విజయనగరంలో జరగనుంది. ఏర్పాట్లను పరిశీలించడానికి ధనుంజయ నాయుడు మరో ముగ్గురు యువకులతో కలిసి యజమానాపురం నుంచి విజయనగరం వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో మరుపల్లి గ్రామం వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ధనుంజయనాయుడు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులన గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం విజయనగరం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ

## బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర

తిరుమల,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# ఆప్కాస్‌లో మరణించిన వారి కటుంబ సభ్యులకు ఉద్యోగాలు

## సిఐటియూ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన

విశాఖపట్టణం,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

జివిఎంసి ఆప్కాస్ లో పనిచేసి మరణించిన, రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. నూకరాజు, ఉరికూటి రాజు డిమాండ్ చేశారు. ఆప్కాస్ లో పనిచేసి, రిటైర్ అయిన, మరణించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,జివిఎంసి పారిశుధ్య విభాగం, నీటిపారుదల, యుజిడి, వెటర్నరీ, పార్కులు వంటి విభాగాలలో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులలో చనిపోయిన, రిటైర్ అయిన వారి స్థానంలో, వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలన్నారు. వారందరికీ ఆప్కాస్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.వరప్రసాద్,జె.ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మరోమారు బొత్సకు అస్వస్థత

## బిపి హెచ్చు తగ్గులతో అలసట

## వెంటనే వైద్యులను పిలిపించి పరీక్షలు

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మరోమారు అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ ఇబ్బందిపడటంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయ ల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది. హైబీపీతో ఇబ్బంది పడుతున్న బొత్స.. మండలిలో మాట్లాడుతుండగా కింద పడబోయారు. దీంతో వెంటనే అసెంబ్లీ అధికార వర్గాలు అత్యవసరంగా వైద్యులను పిలిపించి, ఆయన ఛాంబర్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పరీక్షలు చేసిన తర్వాత.. ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. బీపీలో హెచ్చుతగ్గులు, సరైన సమయానికి భోజనం చేయకపోవడం వంటి కారణాల వల్ల ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారని వైద్యులు వివరించారు. విశ్రాంతి తీసుకోవాలని, అవసరమైతే మరిన్ని వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. అలాగే, బొత్సతో హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. బొత్స సత్యనారాయణ హైబీపీతో ఇబ్బంది పడుతున్నారని, బీపీ కంట్రోల్‌లోకి రాకపోతే హాస్పిటల్‌కు వెళ్లాల్సి ఉంటుందని వైద్యులు సూచించారు. దీంతో బొత్సను సహచరులు ఆయన నివాసానికి తీసుకెళ్లారు. ప్రస్తుతం బొత్స సత్యనారాయణ ఆరోగ్యం నిలకడగానే ఉందని సమాచారం. అయితే మూడ్రోజుల విశ్రాంతి అనంతరం శుక్రవారమే బొత్స తిరిగి సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మంత్రి లోకేశ్ ఆత్మీయంగా పలకరించారు. 'బొత్స సత్యనారాయణ గారు నమస్కారం' అంటూ పలకరించారు. బొత్స సత్యనారాయణ వినకపోవడంతో వెంటనే కల్పించుకున్న చైర్మన్.. 'మంత్రి నారా లోకేశ్ మిమ్మల్ని పరామర్శిస్తున్నారు' అంటూ బొత్సకు తెలియజేశారు. వెంటనే మంత్రి మాట్లాడుతూ.. 'గురువుగారు చిన్న అనారోగ్య సమస్యతో బాధపడ్డారు. ఆయన తిరిగి ఆరోగ్యంగా హౌస్‌కు రావడం ఆనందంగా ఉంది' అని మంత్రి లోకేశ్ అన్నారు. ఇటీవల మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.



# కూటమిది ఫ్యామిలీ బడ్జెట్

## అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చే యత్నం

## ఉచిత సిలిండర్లతో మహిళలపై భారం తగ్గించాం

## ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం

## సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేశాం

## మండలిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. 'ఫ్యామిలీ బడ్జెట్' అని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బడ్జెట్‌పై చర్చలో ఇతర విషయాలు రావడం బాధాకరమన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. ద్రవ్యవినిమయ బిల్లుపై మాట్లాడారు. మహిళలకు ఉచిత సిలిండర్లు ఇచ్చి ఆర్థిక భారం తగ్గించామని అన్నారు. మహిళల సమస్యలు తెలుసు కాబట్టే.. ఉచిత బస్సు సదుపాయం కల్పించామన్నారు. సామాన్యుడికి మేలు చేసేందుకే అన్న క్యాంటీన్లు పెట్టినట్లు వివరించారు. ప్రజా ప్రతినిధులుగా మనం ఏం చేశామన్నదే కీలకం. మనం చేసిన పనులు మాత్రమే చరిత్రలో ఉంటాయి. గత వైకాపా ప్రభుత్వం 153 లక్షల టన్నుల చెత్తను వదిలిపెట్టి వెళ్లింది. ప్రస్తుతం ఆ చెత్తను కూడా తొలగించాల్సి వస్తోంది.బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం. అప్పులు చేయడం తప్పు అని నేనెప్పుడూ చెప్పలేదు. చేసిన అప్పులను ఎలా ఉపయోగిస్తామనేది కీలకం. రాజకీయ దురుద్దేశంతో ప్రతిపక్షనేతలు ఆరోపణలు చేయవద్దని కోరుతున్నానని పయ్యావుల అన్నారు. అంతకుముందు కాగ్ రిపోర్టుపై ప్రతిపక్ష, పాలకపక్ష సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. రెవెన్యూ, జీఎస్టీ వసూళ్లలో దేశంలో ఏపీ 22వ స్థానంలో ఉందని బొత్స అన్నారు. సున్నా వడ్డీ కింద ఎవరికీ రుణాలు ఇవ్వడం లేదని, మహిళలను లక్షాధికారులను ఎలా చేస్తారో చెప్పాలని నిలదీశారు. పీఎం ఫసల్‌బీమా యోజన అమల్లో లెక్కలు సరిగా లేవని ఆరోపించారు. మొక్కజొన్న, మామిడి, పొగాకు, మిరప, టమాటా, వరికి గిట్టుబాటు ధర రావడం లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల్లో కొన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. 'సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్' అని మీరే అంటే ఎలా? అని ప్రశ్నించారు. బొత్స ఆరోపణలను మంత్రులు లోకేశ్, పయ్యావుల కేశవ్, ఆనం రామ నారాయణరెడ్డి ఖండించారు. బొత్సకు వచ్చిన జాబితా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని మంత్రి లోకేశ్ డిమాండ్ చేశారు. ఆరోపణలు చేసినప్పుడు ఆధారాలు ఇవ్వాలని మంత్రి పయ్యావుల కోరగా.. అబద్ధాలు చెప్పాల్సిన అవసరం తమకు లేదని బొత్స అన్నారు.



# తిరుమలలో బర్త్‌డే సెలబ్రేషన్స్

## దివ్వెల మాధురి,తనూజలపై చర్యకు టిటిడి ఆదేశం

తిరుమల,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న దివ్వెల మాధురి, బిగ్ బాస్ ఫేమ్ తనూజ పుట్టస్వామిలపై చర్యలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఈ వ్యవహారంపై విజిలెన్స్ పోలీసులకు టీటీడీ ఫిర్యాదు చేసింది. తిరుమలలో ఈ తరహా వేడుకలు పూర్తిగా నిషేధమని టీటీడీ ఈ సందర్భంగా పేర్కొంది. ఈ పుట్టిన రోజు వేడుకలను చిత్రీకరించి.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై అభ్యంతరం తెలిపింది. టీటీడీ ఇచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తిరుమలకు కేక్ తీసుకు వచ్చి.. కట్ చేయడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని విజిలెన్స్‌కు ఇచ్చిన ఫిర్యాదులో టీటీడీ స్పష్టం చేసింది. గతంలోనూ తిరుమలలో దివ్వెల మాధురి, దువ్వాడ శ్రీనివాస్ రీల్స్ చేశారు. దీనిపై విజిలెన్స్ పోలీసులకు టీటీడీ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తిరుమలలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఆ సమయంలో టీటీడీ హెచ్చరించింది. ఆ తర్వాత పలువురు ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే.. వారిపై టీటీడీ చర్యలు కూడా తీసుకున్న విషయం విదితమే. ఇటీవల యూట్యూబర్ గీతూ రాయల్ సైతం తిరుమలలో రీల్స్ చేశారు. దీనిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా దివ్వెల మాధురి, తనూజ పుట్టస్వామి జన్మదిన వేడుకలపైనా భక్తులు మండిపడుతున్నారు.

# గల్ఫ్‌కు వెళ్లే 12 విమానాలు రద్దు

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 12 విమానాలు రద్దయ్యాయి. అదే సమయంలో గల్ఫ్ దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు.

# నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భగా ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన బాల్క సుమన్

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల్లో ఎంతో ధైర్యంగా , సమర్థవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించు కున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు. చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులు పెట్టారు.సుమారు 16 రోజుల పాటు బెయిల్ దొరకకుండా అడ్డుపడ్డారు. రెండు రోజుల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన బాల్కసుమన్ నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కెసిఆర్‌ను కలిసి తాజా పరిణామాలను బాల్క వివరించారు.

# టీమిండియా అద్భుత ప్రదర్శన

## ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

టీ20 ప్రపంచకప్ సెమీ ఫైనల్లో గెలుపొంది తుది పోరుకు అర్హత సాధించిన భారత జట్టుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఇంగ్లండ్‌పై టీమ్ఇండియా అద్భుత విజయం సాధించిందని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. న్యూజిలాండ్‌తో ఈ నెల 8న జరిగే ÷నైల్ మ్యాచ్‌లో కూడా ఇదే జోరు కొనసాగించి మరోసారి ప్రపంచ కప్‌ను ముద్దాడాలని ఆయన ఆకాంక్షించారు. 'ఎంతో అద్భుతమైన మ్యాచ్! ఇంగ్లండ్‌పై అద్భుతమైన విజయం సాధించి ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ ÷నైల్‌కు చేరిన టీమ్ఇండియాకు అభినందనలు. సంజూ శామ్సన్, శివమ్ దూబెల మెరుపు ఇన్నింగ్స్, జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యాల చక్కటి బౌలింగ్, అక్షర్ పటేల్ చురుకైన ఫీల్డింగ్‌తో మంచి ప్రదర్శన చేశారు. ఉత్కంఠ పోరులో సమష్టి పోరాటంతో భారత జట్టు గొప్ప విజయం సాధించి తుదిపోరుకు చేరింది. ఫైనల్లోనూ ఇదే ఆటతీరును ప్రదర్శించాలని కోరుతున్నా' అని చంద్రబాబు అన్నారు. టీమ్ ఇండియా సమష్టి ప్రదర్శనను మెచ్చి ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా అభినందనలు తెలిపారు. 'సెమీస్‌లో భారత్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. సంజూ శామ్సన్, శివం దూబె చక్కటి ఆటతీరుతో టీ20 ప్రపంచకప్ సెమ్ఫీ÷నైల్లో ఇంగ్లండ్‌పై చిరస్మరణీయ విజయం సాధించాం. ఈ ఆధిపత్య ప్రదర్శనకు జట్టులోని సభ్యులందరికీ అభినందనలు. దేశం మిమ్మల్ని ప్రోత్సహిస్తోంది. ÷నైల్లోనూ మరింత మెరుగైన ప్రదర్శనతో దేశానికి కప్ తీసుకురావాలి' అని లోకేశ్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కాగా.. ఇంగ్లండ్‌పై గెలిచిన టీమ్ఇండియా సరికొత్త చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్లో ఇప్పటివరకూ ఏ జట్టుకూ సాధ్యం కాని ఘనతను సొంతం చేసుకుంది భారత్. పురుషుల పొట్టి ప్రపంచకప్ ఫార్మాట్లో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. పొట్టి క్రికెట్లో అత్యధిక సార్లు 250 ప్లస్ స్కోరు సాధించిన జట్టుగా నిలిచింది. తద్వారా ఐపీఎల్ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ పేరిట ఉన్న రికార్డును బద్దలుకొట్టింది. కాగా.. సూపర్-8లో జింబాబ్వేపై 256 పరుగులు సాధించిన భారత జట్టు.. సెమీస్‌లోనూ 250కి పైగా స్కోరు నమోదు చేసింది. ఈ విజయంతో భారత అభిమానుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రపంచ క్రికెట్‌లో భారత్ తన బలాన్ని మరోసారి నిరూపించిందని క్రీడాభిమానులు అంటున్నారు.



# బేగంపేట వాతావరణ శాఖ కార్యాలనికి బాంబు బెదిరింపు

## తనిఖీలు చేపట్టి ఫేక్ కాల్‌గా గుర్తింపు

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):


ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రానికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు కార్యాలయం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. నిత్యం వాతావరణ సమాచారంతో బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర టెన్షన్‌లో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బందిని కార్యాలయం బయటకు పంపినట్లు సమాచారం. ఇటీవల 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. ఇది కూడా అలాంటి ఆకతాయిల పని అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం.

# పల్లె పండగలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

## మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఉపాధి హామీ పథకం కింద పల్లెపండుగ రూపంలో గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రశ్నకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్ కళ్యాణ్‌కు బదులు మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. 2025-26 కోసం బడ్జెట్‌లో రూ.4350కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. 2022 నుంచి ఇప్పటి వరకూ చేపట్టిన పనులకు సాస్కి కింద రూ.1342కోట్లు వచ్చాయని మంత్రి వివరించారు. ప్లలెపండుగ 1 కింద 4 వేల కిలోమీటర్ల మేర వివిధ రోడ్లు వేశామన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు1594 కిలోమీటర్ల రహదారులు వేసినట్లు చెప్పారు.శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో పల్లె పండుగ 2.0 అమలుపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్న అడిగారు. పల్లెపండుగ కార్యక్రమంలో వేలాది కిలోమీటర్లు రోడ్లు వేశారని.. దీనివల్ల ఎమ్మెల్యేలంతా గౌరవంగా గ్రామాల్లోకి వెళ్లగలుగుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ నిబంధనలను కేంద్రం మార్చిందని.. దీంతో రాష్ట్ర వాటా 10శాతం నుంచి 40 శాతానికి పెరిగిందని చెప్పారు. ఆ మేరకు బ్జడెట్‌లో రాష్ట్ర కేటాయింపులు పెంచాలని ఎమ్మెల్యే కోరారు. వైసీపీ హయాంలో జలజీవన్ మిషన్ పథకం సద్వినియోగం చేయలేదని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంటుందని.. గతంలో డ్రైనేజీలకు నిధులు ఇవ్వలేదని... ఈసారైనా నిధు లివ్వాలన్నారు. పనిదినాలను125 రోజులకు పెంచారని.. దీని వల్ల రాష్ట్రానికి 5 కోట్ల పనిదినాలు పెరిగాయని తెలిపారు. పనులకు సంబంధించి కొన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని... వాటిని మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 21.30 కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్లు వేశామని నాదెండ్ల అన్నారు. డ్రైనేజీ వ్యవస్థలో ఇదో విప్లవమని... చాలాచోట్ల ఈ డిమాండ్ ఉందని చెప్పారు. గత వైసీపీ హయాంలో రూ.13,300 కోట్ల మేర జలజీవన్ మిషన్ నిధులు నిలిచిపోయాయని తెలిపారు. ఉపాధిహామీ పథకంలో నిబంధనలు మార్చారని.. దీనిపై పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



# విజయవాడ ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

## 9న జరిగే మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విజయవాడ,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):


ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా- 2026 ను ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు విజయవాడ ప్రభుత్వ ఐటిఐ నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా - 2026 లో వివిధ కంపెనీలు హాజరై అర్హులైన ఐటిఐ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అయన తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు గత ఏడాది (2025) తుది సంవత్సరం పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరూ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు.0వ తరగతి, ఐటిఐ మార్కుల మెమోలు, ఎస్ టి సి సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం మొత్తం మూడు సెట్లు జిరాక్స్ కాపీలు ఒరిజినల్ లతో కూడి అభ్యర్థులు మేళాకు తీసుకురావాలని తెలిపారు.÷ూవున ఐటిఐ పాస్ అయి అప్రెంటిస్ పూర్తి కాని అభ్యర్థులు (అన్ని ట్రేడ్ ల వారు) ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళ - 2026 కు మార్చి 9వ తేదీ ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ ఐటిఐ విజయవాడ కేంద్రం లో అన్ని ఒరిజినల్స్ మరియు జిరాక్స్ సెర్టిఫికెట్ లతో హాజరై అర్హత మేరకు ఉద్యోగ అవకాశాలు పొందాలని ప్రిన్సిపల్ కనకారావు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.



# ఛత్తీస్‌ఘడ్‌లో ప్రైవేట్ బస్సు బోల్తా

## ఐదుగురు ప్రయాణికుల మృతి

రాయ్‌పూర్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ఛత్తీస్‌గఢ్ లోని జాష్‌పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మరికొన్ని గంటల్లో తమ గమ్య స్థానం చేరుకుంటామనే లోపు మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. ఒక ప్రైవేట్ బస్సు బోల్తా పడటంతో ఐదుగురు మృతి చెందగా, 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను దగ్గరలోని ఆస్పత్రులకు తరలించారు. తప్కరా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడాంబ గ్రామ సమీపంలో బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లోని కుర్దేగ్ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని కుంకురి పట్టణం వైపు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురి కావడంతో బస్సులో ఐదుగురు మృతి చెందారని జాష్‌పూర్ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లాల్ ఉమేద్ సింగ్ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 24 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళా

## అగ్రికల్చర్ వర్సిటీ విసి వెల్లడి

హైదరాబాద్,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదీల్లో మెగా రైతు మేళాను నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయంలో రైతు మేళాను విజయవంతం చేయాలని కోరారు. మహిళా రైతుల సాధికారిత లక్ష్యంగా నిర్వహించనున్న ఈ మేళకు సుమారు 8 నుంచి 10 వేల మంది మహిళా రైతులు హాజరవుతున్నారని వివరించారు.రెండు రోజుల మెగా మహిళా రైతు మేళాలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లు, వాటి పరిష్కారాల పై శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధి లోని సెర్ప్‌కు చెందిన సుమారు మూడు వేల మంది మహిళా రైతులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు.వివిధ ఆధునిక సాంకేతిక అంశాలపై సుమారు 70 నుంచి 80 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలు, మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాల సాగు వంటి అంశాలపై విశ్వవిద్యాలయం విద్యార్థిని, విద్యార్థులచే ఆటా, పాట కార్యక్రమాలుంటాయని తెలిపారు.

# ఎపి శాసనసభ నిరవధిక వాయిదా

## 15 రోజులు సమావేశాలు జరిగాయి

## వివరాలు వెల్లడించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అమరావతి,మార్చి6( మన నేషనలిస్ట్ వాయిస్ ):



ఏపీ శాసనసభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు జరిగేందుకు సహకరించిన అందరికీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు. 16వ శాసనసభ ఐదో సమావేశాలు 15 రోజుల పాటు జరిగాయన్నారు. 72 గంటల 14 నిమిషాల పాటు సమావేశాలు జరిగాయని స్పీకర్ తెలిపారు. మొత్తం 122 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారని... 80 ప్రశ్నలకు సభాసమక్షంలో ఉంచారని చెప్పారు. ఈసారి సమావేశాల్లో 18 బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఒక లఘు చర్చ, 344వ నియమం కింద చర్చించిన అంశాలు ఒకటి అని వివరించారు. శాసనసభలో టీడీపీ- 135, జనసేన-21, వైసీపీ-11, బీజేపీ-8 మంది సభ్యులున్నారని స్పీకర్ తెలిపారు. ఈరోజు సాయంత్రం సభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా రావాలని స్పీకర్ కోరారు. క్రీడాపోటీల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. 166 పాఠశాలల నుంచి 6,693 విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారని.. అసెంబ్లీకి ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు ఎప్పుడూ రాలేదని స్పీకర్ అన్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు.

# చండూరు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన యం.డి. నిరంజన్ అలీ

( మన నేషనలిస్ట్ వాయిస్ ) చండూరు మండలం మార్చి 6

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలోని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు శుక్రవారం విద్యుత్ రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ ఎండి నిరంజన్ అలీ ఆధ్వర్యంలో చండూరు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే అని సమస్త మానవాళికి మార్గ నిర్దేశకంగా జరుపుకుంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మత గురువు ముజాహిద్, కమ్రుద్దీన్,జిన్నా, ఖలీల్,కరెంటు షరీఫ్ పాష,జావేద్,బాబా,హైమద్, గౌస్,ఉమర్, జన్ను,షజ్జు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం

## నేడు శంకుస్థాపన కార్యక్రమం అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు

( మన నేషనలిస్ట్ వాయిస్ )జిల్లా ప్రతినిధి మార్చి 6

నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో 81కోట్ల .6 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు ఒక్కో అంతస్తులు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్లు దక్షిణారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

### నేడు హైకోర్టు న్యాయమూర్తుల శంకుస్థాపన

న్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్




విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రెండు రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో న్యాయమూర్తులు శ్రీమతి బి పుష్పలత, శ్రీమతి రాధిక జైస్వాల్, శ్రీ పి లక్ష్మణ చారి, శ్రీ ఏ ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# మణుగూరు రైల్వే స్టేషన్‌లో విషాదం పెళ్లిరోజే రైల్వే ఉద్యోగి మృతి

( మన నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 06 పినపాక ప్రతినిధి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రైల్వే స్టేషన్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. రైల్వే సిగ్నల్ విభాగంలో ఈఎస్ఎం (జూవీ)గా పనిచేస్తున్న రంప నవీన్ (33) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు, నవీన్ తనకు కొత్తగా కొనుగోలు చేసిన కారును నిలిపేందుకు పాత రన్నింగ్ రూమ్ వద్ద ఉన్న షెడ్డు పీకుతున్న సమయంలో అక్కడ ఉన్న విద్యుత్ వైర్ తగలడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఈరోజు సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో జరిగింది. విద్యుత్ షాక్‌కు గురైన నవీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అత్యంత విషాదకరమైన విషయం ఏమిటంటే, ఈరోజే నవీన్ పెళ్లిరోజు కావడం స్థానికులను మరింత కలిచివేసింది. మరోవైపు ఆయన భార్య ఆరు నెలల గర్భవతిగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మణుగూరు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు ఘటనపై మరింత సమాచారం సేకరిస్తున్నారు.

# సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలు

## మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ దాకా 99 రోజులు వివిధ కార్యక్రమాలు

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## చందుర్తిలోని ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణుల వైద్య సేవలు ప్రారంభం

## చందుర్తి, వేములవాడ పట్టణంలో ప్రజాపాలన..

## ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ, కార్యక్రమాలు

## హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్


( మన నేషనలిస్ట్ వాయిస్ )జిల్లా ప్రతినిధి మార్చి 6

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ దాకా చేపట్టనున్న కార్యక్రమానికి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీకారం చుట్టారు. చందుర్తిలోని ఆసుపత్రిలో శుక్రవారం జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, పిల్లల,కంటి, దంత, ఎముకల వైద్య నిపుణుల వైద్య సేవలను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం చందుర్తిలోని కేజీబీవీ విద్యార్థులకు హెచ్ పీవీ వ్యాక్సిన్, పరీక్షల సమయంలో ఒత్తిడి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీపీఆర్ పై అవగాహన కల్పించి, ఎలా చేయాలో విద్యార్థులతో చేయించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య, కంటి పరీక్షలు చేశారు.అలాగే చందుర్తి, వేముల వాడలో పారిశుధ్య, ఇతర పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, వాటి పై ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల ప్రజలకు ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కింద ఆరు విభాగాల్లో స్పెషలిస్ట్ వైద్యుల ఆద్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, విద్య అందుతుందని, వారికి ఇప్పటికే కాస్మొటిక్, డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని వెల్లడించారు. ఇప్పుడు విద్యార్థులకు వైద్య పరిక్షలు చేయిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశలో కలలు కనాలని.. వాటిని ఇష్టంతో మంచిగా చదివి సాకారం చేసుకోవాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేశారని తెలిపారు. దానికోసం స్థల సేకరణ జరుగుతుందని చెప్పారు. ఈ విద్యాలయంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. యువత కోసం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ప్రారంబించిందని విప్ తెలిపారు.చందుర్తి గ్రామంలో మొత్తం 67 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, 803 మందికి రూ. 500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 135 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, 363 మంది రైతులకు రుణ మాఫీ చేశామని, 980 మంది రైతులకు రైతు భరోసా అందించామని, గృహ జ్యోతి 845 మందికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నా మని వెల్లడించారు. 43 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద ఏడాదిలో చెక్కులు అందించామని వెల్లడించారు. ఇంకా అర్హులు ఉంటే పథకాలు అందిస్తామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు ఇస్తామని చెప్పారు. వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్సు స్టాండ్ మార్గంలో రోడ్డు పూర్తి చేశామని తెలిపారు. రూ. 47 కోట్లతో శ్రీ రాజ రాజేశ్వర ఆలయం నుంచి మూల వాగు వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేయిస్తున్నామని వెల్లడించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం వసతులు కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలోని కార్మిక, ధార్మిక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మల్రిపల్లి ప్రాజెక్ట్, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు, కాలువ నిర్మాణ పనులు, ఇతర సాగు నీటి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వేములవాడ నుంచి కోరుట్ల రోడ్డును హ్యామ్ కింద రూ. 160 విస్తరించను న్నామని విప్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 628 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 7,020 మందికి రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నా మని, 3,003 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేశామని, 1,200 మందికి రైతులకు రుణమాఫీ చేశామని, 3,722 రైతు భరోసా మంజూరు చేశామని వెల్లడించారు. 7,147 కుటుంబాలకు గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ అందుతుందని వివరించారు. 80 మంది రైతులకు సన్న వడ్ల బోనస్ అందిందని తెలిపారు. ఏడాది కాలంలో 653 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద చెక్కులు అందించామని వెల్లడించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని విప్ పిలుపు నిచ్చారు.అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక మార్చి 3 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి .. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల ప్రణాళిక ప్రకటించారని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్ లోపల, బయట పరిశుభ్ర పనులు చేయాలని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వివిధ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని వెల్లడించారు.చందుర్తి మండలానికి కేటాయించిన మహిళా సమాఖ్య భవనాలను జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. యువతకు జాబ్ మేళాలు నిర్వహించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని రైతులు తమ వివరాలు వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభ ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని స్పష్టం చేశారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల ఆద్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్య ఉంటే వేములవాడ ఏరియా ఆసుపత్రి, జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రి లో వైద్యం, మందులు అందిస్తామని వెల్లడించారు. విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని, అన్నంతోపాటు అన్ని కూరలు తినాలని సూచించారు. పదో తరగతి, మిగితా తరగతుల విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని దానికి అనుగుణంగా చదవాలని.. రాయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, మంచి స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు, మహిళా సంఘాల సభ్యులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ ప్రొఫైల్ లో భాగంగా వైద్య పరిక్షలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.వేములవాడలో ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసి, ఉగాదికి గృహ ప్రవేశం చేసేలా చూడాలని, పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని సూచించారు.కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, ఆసిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం,డీఆర్డీఓ గీత, చందుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, చందుర్తి వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, తహసీల్దార్లు భూపతి, జయంత్ కుమార్, జీసీడీఓ పద్మజ, ఎంపీడీఓ రాధ, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఉప్పొంగిన ఆత్మీయకలయిక

దండేపల్లి మార్చ్-06( మన నేషనలిస్ట్ వాయిస్ )

దండేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ కానిస్టేబుల్ (రైటర్ )కూతురు వివాహ వేడుకలు లక్షెటీపేట్ ఎస్ ఆర్ ఆర్ ఫంక్షనల్ లో శుక్రవారం జరుగగా నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ ఇంటలిజెన్స్ ఏసీపి మోహన్ అనంతరం దండేపల్లి మండలం మ్యాదరిపేట గ్రామ రజక సంఘం అధ్యక్షులు మందపెల్లి వెంకటేష్ వారిని కాలువగా ఆత్మీయంగా పలకరింపులు మధ్య పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు మోహన్ సార్ గతంలో లక్షెటీపేట్ సీఐ గా విధులు నిర్వహణ సమయంలో అందరితో ఆత్మీయంగా ఉండేవాడని వీరి కలయికతో తెలుసుకోవచ్చు ఏసీపీ సార్ చాలా రోజులకు కలువడంతో రజక ముద్దుబిడ్డ వెంకటేష్ ఆనందనికీ అవదులు లేవు



# అభిమాని మొబైల్ షాప్ ను సందర్శిన పిఎస్ఆర్

వెల్గటూర్ మార్చి6 ( మన నేషనలిస్ట్ వాయిస్ )

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారంపల్లి చౌరస్తాలో ఉన్న పొనుగోటి అభిమాని రపల్లి మల్లేష్ శ్రీ మొబైల్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు సందర్శించరు ఈ సందర్భంగా మొబైల్ షాప్ యజమాని రాపల్లి మల్లేష్ ను షాప్ ఏ విధంగా నడుస్తుంది అడిగి తెలుసుకున్నారు.అభిమాని యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# క్రషర్ మిషన్లతో పొంగులేటి కి సంబంధం లేదు

## అవి రైతులు పగల కొడుతున్న గుట్టలు. రాళ్లు

శంషాబాద్. మార్చ్ 6. ( మన నేషనలిస్ట్ వాయిస్ ).

శంషాబాద్ పరిధిలోని కోత్వాలు గూడ గుట్టల్లో జరుగుతున్న మైనింగ్ తో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని ఆ ప్రాంతంలో రైతులు మాత్రమే రాళ్లు పగలగొట్టి జీవన ఉపాధి పొందుతున్నారని తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ ప్రాంతంలోని రైతులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం అందజేసిన భూములలో జీవనోపాధి కోసం భూములను కొందరు లీజుకు ఇచ్చుకోగా మరికొందరు స్వతహాగా రాళ్లు పగలగొట్టి కంకర గా మార్చి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. గురువారం ఇక్కడికి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనవసరంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆయనను రాజకీయంగా బద్నామ్ చేయడానికి బురద జల్లుతున్నారని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో గుట్టల ప్రాంతాన్ని ప్రభుత్వం ఇతరులకు కేటాయించడంతో ఆ భూమిలో ఉన్న కొండలు. గుట్టలు. రాళ్లను పగులగొట్టి రోడ్డు కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నామని తెలిపారు . ఈ క్రషర్లతో కానీ. ఇక్కడ జరుగుతున్న రాళ్లు కొట్టడంతో కానీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని రైతులు స్పష్టం చేశారు .



# పేదలకు మేరాజ్ గ్రూప్ వారి 'రంజాన్' తోఫా

## మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతి యాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండో రోజు పంపిణీ

## రెండో రోజు లక్ష విలువ చేసే నిత్యవసరాలు పేదలకు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్, ఇస్తియక్ బ్రదర్స్

( మన నేషనలిస్ట్ వాయిస్ ) యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 06

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి,మార్చి 6 అత్యంత భక్తి శ్రద్ధలతో 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తున్న,భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రంజాన్ తోఫా అందజేశారు.ఈ మేరకు గురువారం,జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర మసీదు,వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారు పంపిన నిత్యవసర సరుకులను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు,నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు,ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు.అదేవిధంగా మిగిలిన సరుకులను రెండో రోజు శుక్రవారం ఇంతియాజ్, ఇస్తియాక్ అహ్మద్ లు నిరుపేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ,అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానికంగా ఉంటూన్న పేదల సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు.ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తాము పట్టణ ప్రజలు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలసి భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. తాము ప్రతి ఏటా స్వచ్ఛందంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి పట్టణ ప్రజలకు అండదండలుగా నిలుస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సౌజన్యంతో నిరుపేద, ముస్లిం మైనారిటీ లకు రూ. 3 లక్షల విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి 2500 రూ. విలువ గల నిత్యావసర సరుకులతోపాటు కొంతమంది నిరుపేద కుటుంబాలకు నగదును కూడా




అందించడం జరిగిందన్నారు.పవిత్రమైన రంజాన్ మాసంలో పేదల నుగుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.తమపై ఎంతో నమ్మకం ఉంచి ప్రతి ఏటా నిత్యవసర సరుకుల పంపిణీకి స్వచ్ఛందంగా సహకరిస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారికి ఇంతియాజ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మాకు మేరాజ్ గ్రూప్ వారు సరుకులు అందిస్తున్నారని, వాటితో మేము మా పిల్లలు హాయిగా రంజాన్ పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు.మేరాజ్ గ్రూప్ వ్యవస్థాపకులు నదీమ్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం యూత్ నాయకులు మోసిన్ అఖిల్,వసీమ్,సైఫ్,బాబా జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో ఇసుక దోపిడీ

- పట్టా భూముల పేరుతో అక్రమ తవ్వకాలు...
- ఇసుకాసురులకు అధికారుల అండదండలు...
- గోదావరిలో అక్రమ తవ్వకాలపై చర్యలకు అక్షర మహిళా మండలి డిమాండ్...

మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 6, పినపాక ప్రతినిధి.


మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం గోదావరి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని.. పట్టాభూముల పేరుతో గోదావరిలో అక్రమ మైనింగ్ చేస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. శుక్రవారం స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రస్తుతం పంటలు పండుతున్న భూముల పేరున ఇసుక తవ్వకాలు చేపట్టవచ్చని అనుమతులు ఇచ్చిన రెవిన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఇసుక మేటలే లేని భూములకు అనుమతులు పొంది గోదావరి నదిలో సుమారు 25 అడుగుల వరకు లోతుగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక ర్యాంపులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు.సాంబాయిగూడెంలో జరుగుతున్న అక్రమ ఇసుక క్వారీలపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి గోదావరిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను నిలిపివేయాలని..ఇంతకు ముందు గోదావరిలో జరిపిన ఇసుక తవ్వకాలకు కూడా జరిమానా విధించాలని సరోజ డిమాండ్ చేశారు.సాంబాయిగూడెం వద్ద జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై టిజిఎండిసి జిల్లా అధికారులు, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా,కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత,రెడ్డిబోయిన రేణుక,లక్కింశెట్టి హేమలత, సౌజన్య దాకూరి,తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల

ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 06

మధిర అసెంబ్లీ నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ యరమల రేణుకకృష్ణారెడ్డి దంపతుల కుమారుడు సాంబశివరెడ్డి వివాహం మధిర వాస్తవ్యులు శీలం కాశీ విశ్వేశ్వరరెడ్డిపద్మ దంపతుల కుమార్తె శ్రావణితో మధిర వైరా రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్, మధిర అసెంబ్లీ ఇంచార్జి లింగాల కమల్ రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమములో పాల్గొన్న రేగా కాంతారావు

( మన నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 06,పినపాక ప్రతినిధి.

మణుగూరు పట్టణం సుందరయ్య నగర్ శ్రీకృష్ణ మందిరం నందు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మూడు రోజులు నిర్వహించు పూజ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వినాయక పూజలో పాల్గొన్న దీ=హా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు మరియు పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి నూకారపు రమేష్, పార్టీ నాయకులు వట్టం రాంబాబు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, ఆవుల నరసన్న, అక్కి నరసింహారావు, వెంకటేశ్వర్లు,వార్డ్ మెంబెర్ నాగేంద్ర బాబు, యదలపల్లి శారదా మణుగూరు మండల& పట్టణ యూత్ అధ్యక్షులు బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# మహిళా ఉద్యోగుల ఆత్మగౌరవ ప్రతీక: ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## టీఎన్జీవోస్ మహిళా విభాగం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 06

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన గోడ పత్రిక (పోస్టర్), కరపత్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సాధికారత దిశగా టీఎన్జీవోస్ మహిళా విభాగం తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి చేర్చి, వారి సమస్యలపై చర్చించడంతో పాటు, ఒత్తిడితో కూడిన విధుల్లో ఉన్న వారికి ఆటపాటలతో ఉల్లాసాన్ని కలిగించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ వేడుకలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమ విశేషాలు: వేదిక: టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్, ఖమ్మం.తేదీ: మార్చి 8.ఉదయం 10.00 గంటలకు ముఖ్య ఉద్దేశం: మహిళా సాధికారతను చాటడం మరియు మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవడం.ప్రత్యేకతలు: మహిళా ఉద్యోగుల నైపుణ్యాలను ప్రదర్శించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు.పాల్గొన్న ముఖ్యులు:ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా నాయకత్వం మరియు మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు: గుంటుపల్లి శ్రీనివాసరావు (టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు) జైపాల్ (టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి),వల్లపు వెంకన్న ( టిఎన్జీఓ జిల్లా ట్రెజరర్),రుఖ్మ రావు (హెచ్ డబ్ల్యూ ఓ ఫోరం అధ్యక్షుడు), శంకర్,లక్ష్మణ్ లలిత కుమారి (జిల్లాఉపాధ్యక్షురాలు)రాధికా రెడ్డి (జాయింట్ సెక్రటరీ)విజయ (కార్యవర్గ సభ్యురాలు) మృదుల (మహిళా విభాగం చైర్పర్సన్) సుబ్బమ్మ (కన్వీనర్)కోమలి, లక్ష్మి, అశ్విని,లీలాకుమారి, సునీత మరియు ఇతర నేతలు.ఈ వేడుకలకు జిల్లాలోని మహిళా ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని టీఎన్జీవోస్ మహిళా విభాగం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.



# సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

( మన నేషనలిస్ట్ వాయిస్ )జిల్లా ప్రతినిధి మార్చి 6

అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ని మర్యాదపూర్వకంగా కలిశారు.







# వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

## శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

( మన నేషనలిస్ట్ వాయిస్ ) యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 06



యాదాద్రి భువనగిరి జిల్లా సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు.శుక్రవారం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమం త్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

# ఏబీవీ రిలీఫ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి.

శంషాబాద్. మార్చి 6. ( మన నేషనలిస్ట్ వాయిస్ ).

శంషాబాద్ పట్టణంలోని ఏబీవీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చేవెళ్ల పార్లమెంటు మాజీ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి శుక్రవారం సందర్శించారు . ఇటీవల ప్రారంభమైన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేకపోయినా ఆయన శుక్రవారం ఆసుపత్రిని పరిశీలించి డాక్టర్ల బృందాన్ని అభినందించారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. మంచి సేవలు అందిస్తే ప్రజల నుండి తప్పకుండా ఆదరణ లభిస్తుందని రంజిత్ రెడ్డి సూచించారు. డాక్టర్ రంజిత్ రెడ్డి ని డాక్టర్ ఆనంద్ కుమార్ చిట్టిపల్లి, డాక్టర్ భార్గవి. శివర్చక్. డాక్టర్ ఫ్రాంక్ మోహన్ శాలువా పూలమాలలతో సన్మానించారు. డాక్టర్ కిరణ్ మహి.డాక్టర్ పునీత,డాక్టర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నస్రిన్ తాజ్ బాబా , జనరల్ మేనేజర్ అబ్దుల్ కలాం, మార్కెటింగ్ మేనేజర్ రవీందర్, రాబర్ట్, రవీందర్, గౌస్ బాబా ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు అప్డేట్ కక ఉపాధి కూలీలు వెనుకకు వాపాసు

( మన నేషనలిస్ట్ వాయిస్ )/చిన్న శంకరంపేట మార్చి 5

ఆదాదిత చిత్రం ద్వారా గత నాలుగు రోజుల క్రితం నుంచి ఉపాధి కూలీలు పనులకు వెళ్లి ఆధార్ చిత్రం రాకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలో వెళ్లిన కూలీలు ఇంటికి వెళుతున్నట్లు తెలిసింది. ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి వివరణ కోరగా అటెండెన్స్ రాక తిప్పలు పడుతున్నారని కూలీలు ఇంటికి వాపస్ వెళ్ళిపోతున్న అన్నారు.ఇదే ప్రాబ్లం వల్ల చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం ,బాగిత్తిపల్లి కూలీలు 500 మంది కూలీలు వెనుకకు వెళ్ళవలసి వచ్చింది. ప్రభుత్వం స్పందించి ఆదరీత చిత్రం ద్వారా కాకుండా అటెండెన్స్ ద్వారా కూలి పనులు చేపట్టాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656